

కాంగ్రెస్‌లోకి

# గంగుల, పాడి..

● పావులు కదుపుతున్న కాంగ్రెస్ హైకమాండ్... ● బీఆర్ఎస్ ను బలహీనపరిచే యత్నం...
● ఉత్తమ్ కు కౌశిక్ చేరిక బాధ్యతలు... ● గంగుల క్లియరెన్సుకు పొన్నం గండం...

లోక్ సభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా బలహీనపరిచే దిశగా కాంగ్రెస్ పార్టీ చురుకుగా పావులు కదుపుతోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడం ద్వారా లోక్ సభ ఎన్నికల్లో కనీస ప్రతిఘటించే అవకాశం ఇవ్వకూడదనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో పలువురు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతుండటం... ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో వీలైనంత ఎక్కువ మందిని ఆహ్వానించి బీఆర్ఎస్ శాసనసభా పక్షాన్ని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని ఏఐసీసీ నేతలు యోచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆ హోదా దక్కకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను గులాబీ పార్టీలో విలీనం చేసిన నేపథ్యంలో దానికి ప్రతీకారంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనికి ఉపక్రమించిందని తెలుస్తోంది. దెబ్బకు దెబ్బ తీయడం ద్వారా బీఆర్ఎస్ ను మరింత బలహీనపరచాలనే బలమైన కాంక్షతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అడుగులు వేస్తోంది.

2లో



సంపుటి : 01
సంచిక : 338

ఎలగందల్ టైమ్స్

ప్రతి అక్షరం ప్రజల కోసం..

www.elagandaltimes.com

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 26 మార్చి 2024 | పేజీలు 6

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

● హిందూ పండుగలను ప్రశాంతంగా జరుపుకునే స్వేచ్ఛ లేదా?
● దాడికి గురైన వాళ్లపైనే పోలీసులు లాఠీఛార్జ్ చేస్తారా?
● తక్షణమే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
● చెంగిచర్ల ఘటనపై సర్కార్ తీరును తప్పు పట్టిన ఎంపీ బండి సంజయ్ కుమార్
● మా సహనాన్ని పిరికితనంగా భావిస్తే ఖబడ్దార్... అంటూ హెచ్చరిక

4లో





# హోలీ రంగుల కేళి

2లో



● నగర వీధులు రంగుల మయం
● ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారుల సయ్యాట
● హేమలత ఫౌండేషన్,అమ్మ స్వచ్ఛంద సంస్థ, శక్తిసదన్ లో వేడుకలు

హోలీ వేడుకల్లో ఆట పాటలతో నగరం మొత్తం రంగుల మయంగా మారింది. సోమవారం హోలీ పండుగ సంబరాలు నగరంలో అంబరాన్నింటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు రంగుల్లో మునిగిపోయారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, యువతీయువకులు సంబురంగా హోలీని జరుపుకున్నారు. విద్యార్థుల, యువతీ, యువకుల ఆనందోత్సాహాలు మిన్నంటగా బైక్ ర్యాలీలు చేస్తు సందడి చేశారు. అందరి జీవితాలు రంగుల మయం కావాలన్న ఆకాంక్షతో పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





హోలీ వేడుకల్లో కలెక్టర్

# కాంగ్రెస్ లోకి గంగుల, పాడి.?

- పావులు కదుపుతున్న కాంగ్రెస్ హైకమాండ్...
- బీఆర్ఎస్ ను బలహీనపరిచే యత్నం...
- ఉత్తమ్ కు కౌశిక్ చేరిక బాధ్యతలు..
- గంగుల క్లియరెన్సుకు పొన్నం గండం...



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
లోక్ సభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా బలహీన పరిచే దిశగా కాంగ్రెస్ పార్టీ చురుకుగా పావులు కదుపుతోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడం ద్వారా లోక్ సభ ఎన్నికల్లో కనీస ప్రతిఘటించే అవకాశం ఇవ్వకూడదనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది.

**ఉత్కంఠ రేపుతున్న గంగుల వ్యవహారం...**

అగ్రవర్ణాల కోటలో వరుసగా నాలుగోసారి అసెంబ్లీకి ఎన్నికైన కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. మంత్రి పొన్నం ప్రభాకర్ తో గంగుల కమలాకర్ కు దశాబ్దాల స్నేహం ఉన్నా అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచి వీరిద్దరి మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకొని బహిరంగ విమర్శలు చేసుకునే వరకు వచ్చింది. ఈ పరిస్థితుల్లో గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సాధ్యమేనా అన్న అనుమానాలు కూడా మొదలయ్యాయి. అయితే కరీంనగర్ లో చోటు చేసుకున్న పరిణామాలు కమలాకర్ పై ప్రభావం చూపుతున్నాయి. బీఆర్ఎస్ నేతలపై వరుస కేసులు నమోదవడం.. పలువురు నేతలు జైలుపాలవుతున్న క్రమంలో కమలాకర్ సన్నిహితులు పలువురు ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని సూచించారని తెలుస్తోంది. దీనిపై కమలాకర్ ఇప్పటి వరకు ఎటువంటి స్పందన వెలిబుచ్చకపోయినా తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన కూడా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడం తథ్యమనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే పొన్నం ప్రభాకర్ నుంచి క్లియరెన్సు వస్తే తప్ప కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు లేవని కాంగ్రెస్ వర్గాలు తేల్చిచెబుతున్నాయి. వీరిద్దరి మధ్య స్పష్టత వచ్చిన తర్వాతనే కమలాకర్ చేరిక ఉంటుందని చెబుతున్నారు. మొదటి నుంచి కరీంనగర్ కేంద్రంగా రాజకీయాలు నిర్వహిస్తూ వస్తున్న పొన్నం ప్రభాకర్ తొలిసారిగా పొరుగున ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయినా కూడా కరీంనగర్ పై పట్టు కోల్పోకుండా చూసుకుంటున్న పొన్నం ప్రభాకర్ తాజాగా కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరితే కరీంనగర్ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వస్తుందన్న భావన కూడా పొన్నం వర్గీయుల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి మధ్య స్పష్టత వస్తే తప్ప



కమలాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అసాధ్యమని పొన్నం సన్నిహితులు చెబుతుండగా... బీఆర్ఎస్ ను సంపూర్ణంగా బలహీనపరిచడం ద్వారా రాష్ట్ర రాజకీయాలపై పూర్తి ఆధిపత్యం చెలాయించే అవకాశం లభించనున్న తరుణంలో చిన్న చిన్న విషయాలకు పార్టీ అధిష్టానవర్గం ప్రాధాన్యత ఇవ్వడం అనుమానమేనని మరి కొందరు వాదిస్తున్నారు. ఏతావాతా త్వరలోనే జిల్లాకు చెందిన ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గులాబీ కండువాను పక్కనబెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

## ఉమ్మడి జిల్లాలో ఐదుగురు...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాలకు గాను బీఆర్ఎస్ 5 స్థానాలు కైవసం చేసుకోగా కాంగ్రెస్ పార్టీ 8 చోట్ల విజయం సాధించింది. అయితే బీఆర్ఎస్ గెలుచుకున్న స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మరో ఇద్దరు కూడా వెలమ సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారు. జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల నుంచి సంజయ్ రావు విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఆ ముగ్గురిని మినహాయించి మిగతా ఇద్దరిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కరీంనగర్ నుంచి గంగుల కమలాకర్, హుజురాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి విజయం సాధించగా .. వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాలని ఆ పార్టీ నాయకత్వం నిర్ణయించిందని సమాచారం.**

## ఇన్ చార్జి మంత్రికే సోదరుని బాధ్యతలు..

**జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించే బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి దీప్ దాస్ మున్షీ రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కౌశిక్ బాధ్యతలు తీసుకోవాలని కోరగా.. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని సమాచారం. ఇప్పటికే 10 మందికి పైగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్న క్రమంలో కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం పెద్ద సమస్య కాబోదన్న విధంగానే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలోనే కీలకంగా ఎదిగిన కౌశిక్ రెడ్డిని తిరిగి స్వంత గూటికి చేరితే మంచి భవిష్యత్ ఉంటుందనే నమ్మకం కల్పించడం ద్వారా ఆయనను ఆహ్వానించాలనే ఆలోచనకు వచ్చారని తెలుస్తోంది. జిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యంత సమీప బంధువు, సోదరుడు అయినందున కౌశిక్ రెడ్డి చేరిక విషయంలో పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని కూడా పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.**

# హోలీ..రంగుల కేళి



- నగర వీధులు రంగుల మయం
- ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారుల సైయ్యాట
- సంబురంగా హోలీ పండుగ
- హేమలత ఫౌండేషన్,అమ్ము స్వచ్ఛంద సంస్థ, శక్తిసదన్ లో వేడుకలు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** హోలీ హోలీల రంగా హోలీ అంటు చిందులు ఒక పక్క....రంగు బర్సే దీనేకా మొరియా దీ రంగు బర్సే అంటు మరో పక్క ఆట పాటలతో నగరం మొత్తం రంగుల మయంగా మారింది. సోమవారం హోలీ పండుగ సంబరాలు నగరంలో అంబరాన్నింటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు రంగుల్లో మునిగిపోయారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, యువతీయువకులు సంబురంగా హోలీని జరుపుకున్నారు. విద్యార్థుల, యువతీ, యువకుల ఆనందోత్సహాలు మిన్నంటగా బైక్ ర్యాలీలు చేస్తు సందడి చేశారు. అందరి జీవితాలు రంగుల మయం కావాలన్న ఆకాంక్షతో పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**యువతీ యువకుల సందడి.**

విద్యాసంస్థలు, విద్యార్థుల హాస్టళ్లల్లో హోలీ ఘనంగా జరిగింది. ఇంటి డాబా పైకెక్కిన యువతీ యువకులు గుంపులుగా చేరి రంగులు చల్లుకున్నారు. ప్రధాన వీధులల్లో యువకులు బైక్‌లపై జోరుగా సాగుతూ స్నేహితులపై రంగులు చల్లెందుకు పోటీ పడ్డారు. భారతమాతకు జై అంటు నినాదాలు చేస్తు ఆనందంగా గడిపారు.

**స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో**

కరీంనగర్‌లో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శక్తిసదన్‌లో జరిగిన హోలీ వేడుకల్లో సామాజిక రుగ్మతల భాధిత మహిళలతో నాటు సదన్ సూపరిండెంట్ రమాదేవి. సిబ్బంది వసంత, రజిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు. హేమలత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరిహర నగర్‌లో జరిగిన హోలీ వేడుకల్లో ఫౌండేషన్ అధ్యక్షురాలు, న్యాయవాది మెతుకు హేమలతతోపాటు హరిహర నగర్ మహిళలు పాల్గొన్నారు.
జ్యోతినగర్‌లో అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సంస్థ అధ్యక్షురాలు డా. పి.సుజాత రెడ్డితో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం

- విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘనవిజయం పట్ల ఏఐఎస్ఎఫ్ హర్షం
- ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పు.
- విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడానికి విద్యార్థి, యువత సిద్ధం కావాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : దేశరాజధాని ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘ ఎన్నికల్లో విజయం సాధించి వామపక్ష విద్యార్థి కూటమి జయకేతనం ఎగురవేసిందని ఈ తీర్పు మతోన్మాద శక్తులకి చెంపచెట్టు లాంటిదని రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కూడా అన్ని విద్యాసంస్థల్లోని విద్యార్థి లోకం మతోన్మాద విద్యార్థి సంఘాలను తరిమికొట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి , పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల కోసం పోరాటం చేసే వామపక్ష విద్యార్థి కూటమికి జేఎన్‌యూలో పట్టం కట్టారు. అధ్యక్షుడిగా ధనంజయ్, ఉపాధ్యక్షుడిగా అవిజిత్ ఘోష్, ప్రధాన కార్యదర్శిగా స్వాతి, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ సాజిద్ లు ఘన విజయం సాధించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు తమ ఓటుతో బుద్ధి చెప్పారు. జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి విద్యార్థి , యువత సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా ధ్వంసం చేసి , కార్పోరేట్ శక్తులకి రెడ్ కార్పెట్ వేయడం జరిగింది. యూనివర్సిటీలలో విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతగా రుద్దుతున్నారని, 10 సంవత్సరాల బీజేపీ పాలనలో విద్యార్థి, యువతని మోసం చేస్తూ తన పాలన కొనసాగిస్తున్నారని, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ.. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ , కులాలు , మతాలు , ప్రాంతాల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. దేశ రాజకీయాల్లో జరిగే ఆర్థిక, సామజిక, రాజకీయ విషయాల్లో అన్యాయం జరిగే వాటిపై తమదైన శైలిలో స్పందించే జవహర్ లాల్ నెహ్రూ విద్యార్థులు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఏబీవీపీ ని చిత్తుగా ఓడించారు అని తెలియజేసారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్తి లోకం జే ఎన్ యూ విద్యార్థులు ఇచ్చిన తీర్పును ఆదర్శంగా తీసుకొని విద్య కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని విద్యార్థి , యువతకు పిలుపునిచ్చారు.



## అమ్మవారికి ఉయ్యాల సేమ, సహస్ర దీపారాధన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** పౌర్ణమి సందర్భంగా సోమవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ దేవాలయంలో దుర్గాభవానీ అమ్మవారికి వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. చండీహెూమం, అమ్మవారికి పల్లకి సేవ, సహస్ర దీపారాధన చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్‌కృష్ణ శర్మ ఉయ్యాల సేవలతోపాటు విశేష హారతి, పూజ కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, భక్తులు పాల్గోన్నారు.

# ఆచార్య వ్యవహారాలను కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

- జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : అనాదిగా వస్తున్నటువంటి ఆచార వ్యవహారాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జాతీయ యువజన అవార్డు గ్రహీత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అలువాల విష్ణు అన్నారు. గోపాల్ రావు పేట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి పంచమ విశంతి వార్షికోత్సవం సందర్భంగా గోపాల్ రావు పేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణం కొరకు ఈరోజు పద్మశాలీల ఆడపడుచు అయినా శ్రీ పద్మావతి దేవి కి పట్టు వస్త్రాలు , సారే , ఓడి బియ్యము పద్మశాలి సమాజం తరఫున అమ్మవార్లకు మరియు స్వామివారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ హరికే అత్తింటివారాముా సిరికి పుట్టింటి వారముా అనే సనాతన ధర్మాన్ని పాటిస్తూ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని అన్నారు. స్వామివారికి సంబంధించినటువంటి పట్టువస్త్రాలు తలంబ్రాలు సారెను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ డింగిరి సత్యనారాయణ చార్యులు గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కొలిపాక మల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు సిరపురం సత్యనారాయణ, మోర బద్రేశం, కొలిపాక మల్లేశం , మచ్చ లచ్చయ్య, కొలిపాక నాగరాజు, రుద్ర నాగరాజు, నల్ల అంజయ్య,కొలిపాక కమలాకర్ , కొలిపాక సత్తయ్య , అలువాల సుధాకర్, భూర్ల రామచంద్రం, గాజుల కేశవులు, స్వర్గం లక్ష్మి నారాయణ, కొలిపాక రాములు, కొలిపాక పురుషోత్తం, భూమయ్య , సిరిపురం మధుసూదన్, ఐట్ల మల్లేశం, గోనె రమేష్, సిరిపురం నారాయణ, మచ్చ మనోహర్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, పురుషోత్తం, చంద్రయ్య, నారాయణ, శ్రీనివాస్ , వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ నార్ల రమేష్, సభ్యులు దొనపాటి సీతారాం రెడ్డి, కాసారపు బుచ్చి రాములు, మల్లేశం, రామస్వామి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## శివకీర్తనలతో మార్మోగిన సంగమేశ్వర ఆనందయ్య జాతర

**బెజ్జంకి, ఎలగందల్ టైమ్స్ :**

బెజ్జంకి మండలంలోని బేగంపేటలో సోమవారం ఉదయం నుండి శ్రీ సద్గురు సంగమేశ్వర ఆనందయ్య మఠం ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శివ కీర్తనలతో మార్మోగింది . ప్రతిఏటా ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజున శ్రీ సద్గురు సంగమేశ్వర ఆనందయ్య మఠం ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు . సద్గురు ఆనందయ్య ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధిస్తూ ప్రజలను పీడించే మొండి వ్యాధులను న్యాయం చేస్తూ ఇక్కడ మఠన్ని ఏర్పాటు చేసుకున్నారని పూర్వీకులు తెలుపుతున్నారు. ఆనందయ్య మఠంలోనే సమాధి అయినట్లు, ఆయన శివ భక్తుడు కావడంతో ఆయన సమాధి పక్కనే సంగమేశ్వర ఆలయాన్ని నిర్మించారని , ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి దీపారాధన చేసినట్లయితే, సుఖసంతోషాలు కలుగుతాయని ఈ ప్రాంత భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలోనే ఉదయం నిత్య పూజ , ఆలయ సంస్కారం, అర్చనాధి కార్యక్రమాలు, అన్న పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదా న వితరణ జరిగింది. ఈ రోజు రాత్రి రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ బ్రహ్మో త్సవాలకు ఉమ్మడి



కరీంనగర్ జిల్లా నుండి కాకుం డా, హైదరాబాద్ ,వరంగల్ ,నిజాంబాద్, మెదక్ జిల్లాల నుండి పలువురు భక్తులు పెద్ద ఎత్తున పా ల్గొంటారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎ లాంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి, వసతి సౌకర్యం ,వైద్య సదుపాయాన్ని కల్పించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు . శాంతి భద్రత ఏర్పాట్లను బెజ్జంకి పోలీసులు పర్యవేక్షిస్తున్నారు

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతంలో ఎస్టీ సామాజికవర్గ మహిళలపై రజాకార్ల వారసులు, సంఘ విద్రోహ, దేశ విచ్చిన్నరక శక్తుల దాడిని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. "ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా? ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ రాజ్యాన్ని చవి చూపిస్తున్నారా?... కేసీఆర్ పాలనలో రాజకార్ల అరాచకాలను చూపించారు...మీరు ఎమర్జెన్సీ టైంటో ఇందిరమ్మ పాలనను చూపించాలనుకుంటున్నారా?" అని ప్రశ్నించారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లో బండి సంజయ్ చెంగిచర్ల ఘటనను ఖండిస్తూ మీడియాకు వీడియోను విడుదల చేశారు.... ఏమన్నారంటే...



హెూలీ పండుగలో భాగంగా హిందువులంతా కాముడిని దహనం చేయడం సంప్రదాయం. చంగిచర్లలో ఎస్టీ సామాజిక ప్రజలు కాముడి దహన కార్యక్రమంలో భాగస్వాములై భక్తిపాటలతో నిమగ్నమైన సందర్భంగా ఒక వర్గానికి చెందిన కొందరు గూండాలు దాడి చేయడం దుర్మార్గం. మహిళలనే ఇంగిత జానం లేకుండా నిర్లజ్జగా దాడి చేశారు., సౌండ్ బాక్సులను ధ్వంసం చేశారు. దాదాపు 5 వందల మంది గూండాలు మూకుమ్మడిగా దాడి చేయడం సిగ్గు చేటు. ఈ దాడిలో రూప అనే మహిళ తీవ్రంగా గాయపడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. హిందువులపై దాడులు చేసిన వాళ్లను పోలీసులు వదిలేసి.. తిరిగి దాడులకు గురైన వాళ్లపైనే లాఠీఛార్జ్ చేస్తారా? అట్లా చేస్తేనే శాంతి భద్రతలు కంట్రోల్ అవుతాయనుకుం టున్నారా? ఇది కరెక్ట్ కాదు.. మేం చట్టాలను గౌరవించేవాళ్లం. మా ప్రశాంతతను అడ్డుకోవాలనుకుంటే తీవ్ర పరిణామాలుంటా యి. గతంలో కేసీఆర్ రజాకార్ల పాలనను చూపిస్తే... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ రాజ్యం ఎట్లుందో ప్రజలకు చవి చూపించాలనుకుం టున్నారా? అసలు నేనడుగుతున్నా... ఈ పండుగ చేసుకుంటే వాళ్లకు వచ్చిన ఇబ్బందేమిటి? పోలీసులెందుకు పట్టించుకో వడం లేదు. దాడి వాళు చేస్తే... వాళ్లపై చర్య తీసుకోకుండా... మహిళలను కంట్రోల్ చేస్తారా? లాఠీ చార్జ్ చేసి గాయపరుస్తారా? రంజాన్ పర్వదినం సందర్భంగా విధులు నిర్వహించే ముస్లింలకు తొందరగా ఇంటికి వెళ్లే అవకాశాన్ని కల్పించారు. ఈ పండుగ సమయంలో గంట గంటకు నమాజ్ చేస్తూ సౌండ్ పెట్టుకుంటున్నారు? కానీ మేం అభ్యంతరం చెప్పలేదు. కానీ మా అయ్యప్ప స్వాముల దీక్షకు, భవానీ, అంజన్న, శివ మాల ధరించే భక్తులకు ఎలాంటి మినహాయింపు ఎందుకివ్వరు? ఈ విషయాన్ని ప్రస్తావిస్తే మాపై మాతతత్వ వాదులని ముద్ర వేస్తారా? పైగా కుహానా లౌకిక శక్తులు అరాచకాలు సృష్టిస్తుంటే ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారు? వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇది మంచి పద్దతి కాదు... అన్ని వర్గాలను సమానంగా చూడాలి. కానీ ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారు... మేం ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నాం మా సహనాన్ని చేతకాని భావిస్తే ఖబడ్దార్... మహిళలపై దాడులు చేసినందుకు తీవ్ర పరిణామాలను ఎదుర్కొక తప్పదు.. లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్పేందుకు హిందూ సమాజం సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి పరిస్థితిని కోరుకుంటే బీఆర్ఎస్ ను ప్రజలు ఏ విధంగా బొంద పెట్టారో... కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని హెచ్చరిస్తున్నాం.. చెంగిచర్ల బాధ్యులైన దుండుగలపై తక్షణమే కేసు నమోదు చేయాలి.

- **హిందూ పండుగలను ప్రశాంతంగా జరుపుకునే స్వేచ్ఛ లేదా?**
- **దాడికి గురైన వాళ్లపైనే పోలీసులు లాఠీఛార్జీ చేస్తారా?**
- **తక్షణమే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
- **చెంగిచర్ల ఘటనపై సర్కార్ తీరును తప్పు పట్టిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**
- **మా సహనాన్ని పరికితనంగా భావిస్తే ఖబడ్దార్... అంటూ హెచ్చరిక**

## గర్శకుర్తిలో బండ్లు తిరుగుడు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి రేపు జాతర లో బాగంగా ఈ రోజు బండ్లు తిరుగుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్టుబుతుకుర్ గ్రామం నుండి మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి , మహేష్ , బోల్లబత్తిని సురేష్, కొండవేణి మహేష్, అమ్ముల భాస్కర్, సర్పంచ్ సవితాదేవి శ్రీనివాసరావ్, ఎంపీటీసీ చిప్ప చక్రపాణి, ఉపసర్పంచ్ కొండవేణి భాస్కర్, కొండవేణి మదు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయురాలు మృతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** విశ్రాంత ఉపాధ్యాయురాలు టి.ఆండాళు సోమవారం రాత్రి స్వగృహంలో అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆమెకు ఒక కూతురు మనవడు ఇద్దరు మనవరాళ్లు ముని మనవలు మనవరాళ్లు వున్నారు. ముగ్దుంపుర్ లో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి దుర్షెడ్, సిరిసిల్ల, కొత్తపల్లి, బెజ్జంకి, ప్రదేశాల్లో పని చేసి చివరికి దుర్షెడ్ గ్రామంలో మార్చి 2000 లో పదవి విరమణ పొందారు. ఆమె శిష్యరికం లో చదువుకున్నవిభిన్న రంగాలకు చెందిన ఎందరో ప్రముఖులు సమాజంలో రాణిస్తున్నారు. ఇళ్ళందుల సరస్వతి ప్రేరణ తో స్త్రీ సంఘాలు ఓపెన్ చేసి మహిళలను విద్యా వంతులుగా ప్రయోజకులుగా తీర్చి దిద్దారు. మద్యపాన నిషేధం,అక్షర ఉజ్జ్వల,స్త్రీ విద్య నైతిక విలువలు సమాజ చైతన్యం సమ సమాజ స్థాపన లక్ష్యాలుగా పద్య రచన వ్యాసాలు కవితలు రాశారు. ఉత్తమ తెలుగు పండితురాలిగా అనేక మంది జిల్లా స్థాయిలో, అనేక మంది అధికారులు ప్రముఖులచే ప్రశంసలు గుర్తింపులు అవార్డులు అందుకున్నారు. ఆమె మృతి పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు హైదరాబాద్ తో పాటు పలువురు అధికారులు, ప్రముఖులు, శిష్యులు, విద్యార్థులు నాయకులు,సహచర ఉపాధ్యాయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.కాగా నేడు(మంగళవారం) మధ్యాహ్నం ఇరుకుల్ల స్మశాన వాటికలో అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.











# ఘనంగా హెూలీ వేడుకలు

బెజ్జంకి ఎలగందల్ టైమ్స్ : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో యువతీ యువకులు పిల్లలు పెద్దలు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే పర్వదినం హెూలీ. హిరణ్యకశిపుడు తన సోదరి హెూలికను అడ్డుపెట్టుకొని ప్రహ్లాదుడిని చంపాలని పన్నాగం పన్నుతాడు. అయితే హెూలికయే చివరికి మంటల్లో దహనం అవుతుంది. హెూలిక దహనమైన రోజును హెూలీగా జరుపుకుంటారు అనే కథ ప్రచారంలో ఉంది. అలాగే శివుడు మన్మధుడిని చంపినందుకు గుర్తుగా కామ దహనం చేస్తూ రంగులతో ఉత్సవం చేసుకుంటారని మరొకథ కూడా ప్రచారంలో ఉంది . చిన్న పెద్ద తేడా లేకుండా అంతా రంగులు చల్లుకుంటూ కేరింతలతో డ్యాన్సులతో రంగులు చల్లుకున్నారు. చిన్న పిల్లలు వాటర్ గన్స్ తో, యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఇంకొందరు యువతీ యువకులు కోడిగుడ్లను సైతం ఒకరి తలపై మరొకరు కొట్టుకున్నారు. ఈ వేడుకలలో బెజ్జంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లింగాల నిర్మల లక్ష్మణ్ పాల్గొన్నారు. గత వారం రోజులుగా చిన్నారులు కోలాటాలతో ఇంటింటికి పాటలు పాడుతూ తిరగడం జరిగింది . గత రాత్రి ఆయా గ్రామాలలో కామ దహనాన్ని మహిళలు యువకులు చిన్నారులు నిర్వహించారు .

## ప్రతి పండుగకు పరమార్థం ఉంటుంది..

- జాతీయ బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందని జాతీయ బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. హెూలీ పండుగను పురస్కరించుకుని నగరంలో సోమవారం సంబురాలు జరుపుకున్నారు. ఉదయం ఆయన స్వగృహంలో పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన బైక్ పై తిరుగుతూ... పలువురిని కలుస్తూ... రంగులు చల్లుకున్నారు. పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులకు సైతం రంగులు పూశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జర్నలిస్టులు, నగరవాసులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శనగర్‌లో కామ దహనం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** ఆదర్శనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి కాసర్ల ప్రభాకర్, సత్తయ్య, డాక్టర్ వసంతరావు, శివ, పైడి ప్రసాద్, మహిళా ప్రజా ప్రతినిధులు తులసి, వాణి, తదితరులు పాల్గొన్నారు. భగత్ నగర్ చౌరస్తాలో వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య వేడుకలను ప్రారంభించారు. అనంతరం కామ దహనం చేస్తూ... చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో భగత్ నగర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. మేము సైతం ఫౌండేషన్ ప్రతినిధులు నగరశివారులోని రేకుర్తి ఇటుకబట్టీ కార్మికులతో కలిసి హెూలీ పండుగ నిర్వహించారు. మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ చకిలం స్వప్న-శ్రీనివాస్ చేతులమీదుగా కార్మికుల పిల్లలకు రంగులతోపాటు హెూలీ ఆట వస్తువులను అందజేశారు. తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు వీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం తెలంగాణ చౌక్ కు చేరుకుని హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తెరవే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కుమార్, సదాశ్రీ, కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.



## మీడియా మిత్రులు

కరీంనగర్ లో జర్నలిస్టులు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో ఫోటో, వీడియో, టౌన్ రిపోర్టర్ల ఆధ్వర్యంలో రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఒకరికొకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే జర్నలిస్టులు... హెూలీ పండుగ రోజున సైతం విధులు నిర్వహించారు. బిజీగా ఉన్నప్పటికీ హెూలీ వేడుకల్లో పాల్గొన్నామని... జర్నలిస్టులు తెలిపారు. ఈ హెూలీ పండుగతో జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫోటో, వీడియో జర్నలిస్టులు, టౌన్ రిపోర్టర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# హెూలీ ధూంధాం

- మోటారు'బండి' ఎక్కి గల్లీగల్లీ తిరుగుతూ..
- మునిగితేలిన బండి సంజయ్
- పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలతో హెూలీ సంబురాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : హెూలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న



బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హెూలీ సంబురాలు జరుపుకున్నారు. ఇక చిన్నారులు, స్కూల్ విద్యార్థులో హులీ వేడుకల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులకు సైతం రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ హెూలీ పర్వదిన శుభకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హెూలీ పండుగ పిల్లలు, పెద్దలుసహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు బీజేపీ నాయకులు, జర్నలిస్టులు, నగరవాసులు, తదితరులు పాల్గొన్నారు.



హెూలీ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



మేయర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకల్లో మేయర్ సునీల్ రావు, ఫోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.





కరీంనగర్ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునందన్‌రావు , సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




ఎస్‌వి జెసి జూనియర్ కళాశాలలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, సంతోష్ రెడ్డి



నగర కాంగ్రెస్ కార్యాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

EDITOR,PRINTER,PUBLISHER AND OWNED BY VONTELA KRISHNA, PRINTED AT M/S SAI VEERANJANEYA PRINTERS HNO.8-1-109,KATTARAMPUR,TOWN, MANDAL AND DIST KARIMNAGAR-505001.TELANGANA STATE.
PUBLISHED AT HNO.5-6-416/1,KAPUWADA,MARUTHINAGAR, KARIMNAGAR-505001.TELANGANA STATE. EDITOR: VONTELA KRISHNA.9849731222, EMAIL:KRISHNA.VONTELA@GMAIL.COM